# 19

# శిష్యత్వమునకై ఇవ్వబడిన పిలుపు

## (9:9-17)

ఈ సమయంలో, కొనసాగుచున్న ఈ వృత్తాంతము దాని దృష్టిని శిష్యత్వము గూర్చిన ప్రధానాంశము వైపు మళ్లించుచున్నది (8:18–22; 9:9–17). ఈ విభాగములు యేసు చేసిన అద్భుతముల సముదాయములకున్న సంబంధమును జోడించు విభాగములుగా ప్రయోజనపడుచున్నవి (8:1–17; 8:23–9:8; 9:18–34). శిష్యత్వమును గూర్చి తెలియజెప్పు ఈ రెండవ విభాగములో యేసు మత్తయిని పిలుచుట (9:9), పాపులకు ఆయన అందజేయుచున్న ఆహ్వానము (9:10–13), మరియు ఆయన శిష్యుల జీవితములలో ఉపవాసమునకు గల స్థానము చేర్చబడి యున్నవి (9:14–17).

### మత్తయి పిలుపు (9:9)

**9యేసు అక్కడ నుండి వెళ్లుచు సుంకపు మెట్టునొద్ద కూర్చుండియున్న మత్తయి అను ఒక మనుష్యుని చూచి– నన్ను వెంబడించుమని అతనితో చెప్పగా అతడు లేచి ఆయనను వెంబడించెను.**

**వచనము 9.** ఆయన చేయుచుండిన ఉపదేశములు మరియు అద్భుతములతో కూడ, యేసు తన శిష్యులను సమావేశపరచు పనిలో నిమగ్నమయ్యాడు, వారు ఆయనతో కూడ పయనించుచు, ఆయన యొద్ద నేర్చుకొనుచు, చివరకు ఆయన గూర్చిన శుభవర్తమానమును ప్రబోధింపవలసినవారై యుండిరి. దీనికి ముందటి అధ్యాయంలో, ఒక శాస్త్రి ఆయనను హత్తుకొని వెంబడింపకుండునట్లు యేసు అతనిని నిరుత్సాహపర్చునట్లు అగుపించుచున్నది (8:19, 20), కానీ, ఈ సమయంలో, ఒక సుంకరి ఆయనను వెంబడింపవలెనని యేసు అతని వెంటబడుచున్నాడు.

యేసు **మత్తయి**ని పిలుచుట గూర్చిన వివరము మూడు సమదృక్పథ సువార్తలలోను కలదు. ఈ వృత్తాంతమును మనకు తెలియజేయుచున్న గ్రంథకర్త తనను గూర్చి "మత్తయి" అనియు (9:9) "సుంకరియైన మత్తయి" అనియు (10:3) ప్రస్తావించుకొనుచున్నాడు. యేసు మత్తయిని పిలుచుట గూర్చి వివరించుచు, మార్కు మరియు లూకా ప్రత్యామ్నాయ నామధేయమును, "లేవి" అని ప్రయోగించారు (మార్కు 2:14; లూకా 5:27), కానీ పన్నెండు మంది శిష్యుల జాబితాలో "మత్తయి" అని సూచించుచున్నారు (మార్కు 3:18; లూకా 6:15; అపొస్తలుల కార్యములు 1:13).

మత్తయి, అతడు చేయుచుండిన వృత్తి రీత్యా, "మనుష్యులందరు తృణీకరించినవాడని"[1] ప్రస్తావింపబడుచుండెను. సుంకపు గుత్తాదారులు "అత్యధికంగా ద్వేషింపబడినవారు" జాబితాలో సర్వసాధారణంగా మొదటి స్థానంలో పేర్కొనబడుచుండిరి. రోమా ప్రభుత్వమునకు

ప్రతినిధులై యుండుటను బట్టి వారు తమ సొంత ప్రజల యెడల ద్రోహము చేయుచుండిరని పరిగణింపబడుచుండిరి. ఒక నిర్దిష్టమైన ప్రాంతములో పన్ను వసూలు చేయు పనులు, వేలం పాటలో అందరి కంటె అధిక మొత్తమునకు పాడినవానికి ("సుంకపు గుత్తదారుడు"; లూకా 19:2) అప్పగింపబడినందుచేతను, సుంకమును వసూలు చేయుచుండినవారు అతని క్రింద పనిచేయుచుండిరి గనుకను, అవినీతికి పాల్పడుటకు తావుండినది (5:46పై గల వ్యాఖ్యానము చూడు). థామస్ ఇ. శ్కిమిట్ ఇలా వివరించుచున్నాడు,

> సేకరింపబడిన పన్ను మొత్తములో నుండి దానిని సేకరించువారికి ఇవ్వబడుచుండిన తరుగు పద్ధతి క్రమ బద్ధీకరింపబడినప్పటికిని, ఒకని ఆస్తి విలువను అంచనా వేసి దానిని నిర్ధారించువానికి అధికారముండుటనుబట్టి అది నిజాయితీలేమిని ప్రోత్సాహించినది. బాప్తిస్మమిచ్చు యోహాను సుంకరులకిచ్చిన ఆదేశములు (లూకా 3:12-13) మరియు జక్కయ్య తీర్మానించుకొనిన నష్టపరిహార ప్రతిజ్ఞ (లూకా 19:8) ఈ వంచనను పాటించు ఉన్ముఖతకు అనుగుణ్యమైనవై యున్నవి.[2]

ఇట్టి అవినీతి ఫలితంగా, కొందరు సుంకరులు అత్యధికంగా సంపన్నులయ్యారని స్పష్టమగుచున్నది (లూకా 19:2).

ఈ హేతువులను బట్టి, సుంకరులు "పాపుల" గుంపులో వర్గీకరింపబడిరి. సుంకరులు అపవిత్రులై యుండిరనియు, అందువలన వారు దేనిని తాకినను అది అపవిత్రమగుచుండినదనియు యూదా మత బోధకుల సాంప్రదాయము తెలియజెప్పినది.[3] వారి డబ్బు, నిజాయితీలేని మార్గముల ద్వారా ఆర్జింపబడినది, సమాజమందిరములలోగాని దేవాలయములోగాని స్వాగతింపబడలేదని స్పష్టమగుచున్నది.[4] ఇంతేగాక, ఇతరులకు తీర్పు తీర్చుటకు లేక న్యాయస్థానంలో సాక్ష్యమిచ్చుటకు వారు అనుమతింపబడలేదు.[5] ఇటువంటి అంచనాతో కూడిన ఆలోచనలు ప్రజల్లో ఉండినప్పటికిని, సుంకరులలో కొందరు ఆధ్యాత్మిక అంశాలలో ఆసక్తిపరులై యుండినట్లు అగుపించినది (లూకా 19:1-10; 18:9-14 చూడు). మత్తయి, యేసు తొలి శిష్యులలో ఒకడు, నీచముగా ఎంచబడిన ఈ గుంపుకు చెందినవాడే.

**యేసు** పట్టణము గుండా వెళ్లుచుండగా, **సుంకపు మెట్టు** (*telōnion*) నొద్ద కూర్చుండి యుండిన మత్తయిని ఆయన కలిసికొన్నాడు. ఇది "నౌకాశ్రయములో పన్నులు వసూలుచేయు కార్యాలయము" లేక "సుంకము వసూలుచేయబడు చోటై" యుండినది. ఆర్. టి. ఫ్రాన్స్ చెప్పుచున్న దాని ప్రకారము, "కపెర్నహూములో *పన్నులు సేకరించుచుండిన కార్యాలయము,* దెకపొలి ప్రాంతములోని సరస్సు గుండా చతుర్థాతిపతియైన అంతిపయ ఆధిపత్యము క్రింద నుండిన పొలిమేరలను లేదా యొర్దాను గుండా చతుర్థాధిపతియైన ఫిలిప్పు ఆధిపత్యము క్రింద నుండి సరిహద్దులను దాటించి తీసికొనిపోవు వ్యాపార వస్తువులపై పన్నులు వసూలుచేయు బాధ్యత వహించుచుండినది."[6] మత్తయి వంటి అధికారులు, ప్రయాణీకులు తీసికొనిపోవు వ్యాపార వస్తువులపై నిఘా వేయుటకు సులభముగా నుండునట్లు పన్నులు వసూలు చేయు చుండిన స్థలములు ప్రయాణీకుల రద్దీ ఎక్కువగా నుండిన మార్గములలో నెలకొల్పబడి యుండినవి.[7] పన్నులు వసూలు చేయు ఇటువంటి స్థలమునకు సంబంధించిన అధికారులలో మత్తయి ఒకడై యుండుటనుబట్టి, వ్యాపారస్తులు వారి ప్రయాణములను

ఆపుజేసుకొని వారు తీసుకొనివెళ్లుచుండిన ప్రతి మూటను విప్పి చూపించునట్లు ఆయన వారిని బలవంతము చేయగలవాడై యుండెను.

యేసు మామూలు మాటల్లో, **నన్ను వెంబడించుము!** అని మత్తయితో అన్నాడు. మత్తయి అదివరకు కొంత కాలంగా యేసును గూర్చి నిశ్చయంగా వినియుంటాడు, ఆయన చేసిన అద్భుత కార్యములను కళ్లారా చూచియుంటాడు, ఆయన ఉపదేశములను వినియుంటాడు. పేతురు, అంద్రెయ, యాకోబు, మరియు యోహాను అతనికి మునుపు చేసినట్లుగానే (4:18–22), ఇప్పుడు మత్తయి **లేచి ఆయనను వెంబడించెను.** "అతడు సమస్తమును విడిచిపెట్టి, లేచి, ఆయనను వెంబడించెను" అని లూకా చెప్తున్నాడు (లూకా 5:28). నశించుపోవు ఐహిక సిరిసంపదల స్థానంలోనే (6:19–21), యేసు అతనికి పరలోకమందలి ధనమును ప్రతిపాదించాడు. ఈ ప్రతిపాదన అతడు నిరాకరించలేనిదై యుండినది గనుకనే అతడు దానిని అంగీకరించాడు. మత్తయి తన అధికార హోదాను, పలుకుబడిని, మరియు ధనమును విడిచిపెట్టాడు – అంతమాత్రమేగాక, లేఖనములు తెలియజెప్పుచున్నంత వరకు, అటుతరువాత అతడెన్నడును వెనుదిరిగి వెళ్లిపోలేదు. మత్తయి యేసు క్రీస్తునందు కలిగియుండిన గొప్ప విశ్వాసమును గుర్తించిన లియోన్ మోర్రిస్ ఇలా వ్యాఖ్యానించాడు:

> జాలరులు వెనుదిరిగి వారి యథాతథమైన చేపలుపట్టు వృత్తిలోనికి వెళ్లిపోవచ్చును, కానీ సుంకరి పన్నులు విధించి వాటిని వసూలుచేయు వృత్తిలోనికి తిరిగి వెళ్లలేదు. ఎలానైతేనేమి, ఇంతవరకు అతనికి లాభదాయకమైనదై యుండిన ఉద్యోగమును త్వరలోనే మరొకరు చేపట్టుదురు. ఒక వేళ మరొక ఉద్యోగమును సంపాదించుకొనుటకు అతడు ప్రయత్నించిననూ, మాజీ సుంకరిని ఎవరూ ఉద్యోగములో పెట్టుకొంటారు.[8]

## యేసు పాపులను ఆహ్వానించుచున్నాడు (9:10–13)

**[10]ఇంటిలో భోజనమునకు యేసు కూర్చుండియుండగా ఇదిగో సుంకరులును పాపులును అనేకులు వచ్చి ఆయనయొద్దను ఆయన శిష్యులయొద్దను కూర్చుండిరి. [11]పరిసయ్యులు అది చూచి–మీ బోధకుడు సుంకరులతోను పాపులతోను కలిసి యెందుకు భోజనము చేయుచున్నాడని ఆయన శిష్యులనడిగిరి. [12]ఆయన ఆ మాటవిని–రోగులకేగాని ఆరోగ్యము గలవారికి వైద్యుడక్కరలేదు గదా. [13]అయితే నేను పాపులను పిలువ వచ్చితినిగాని నీతిమంతులను పిలువ రాలేదు. గనుక–కనికరమునే కోరుచున్నాను గాని బలిని కోరను అను వాక్యభావమేమిటో మీరు వెళ్లి నేర్చుకొనుడని చెప్పెను.**

**వచనము 10**. నిరాడంబరతనుబట్టి కాబోలు, యేసు యెడల అతనికుండిన గౌరవమును ప్రదర్శించుటకు తన సొంత ఇంటిలోనే ఏర్పాటుచేయబడిన విందును గూర్చిన వాస్తవమును మత్తయి గ్రంథస్తం చేయలేదు (మార్కు 2:15; లూకా 5:29). అతడు తన స్నేహితులను, సహోద్యోగులను, అతని వలెనే సామాజికపరంగాను మతపరంగాను వెలివేయబడిన వారందరిని, విందుకు ఆహ్వానించాడు. **అనేకమంది సుంకరులతోపాటు**, కేవలము **పాపులు** (*hamartōloi*) అని సంబోధింపబడిన ఇతరులు కూడ ఉండిరి. దశమ భాగమునిచ్చుట, మరియు శిష్టాచార సంబంధమైన పవిత్రత ముడిపడి యుండిన పరిసయ్యుల

సాంప్రదాయములను నిష్ఠతో అనుసరించని యూదులు సహితము అచ్చట ఉండిరని ఈ పదసముదాయము అర్థమునిచ్చుచున్నదా?[9] యూదా మత బోధకుల సాహిత్యములో, ఇటువంటివారు "స్వస్థల వాస్తవ్యులు" (*'am ha'arets*), అనగా సామాన్య ప్రజానీకమని సూచింపబడిరి.[10] ఏదిఏమైనా, " 'పాపులు' అను పదము ఇచ్చట చాలా సంకుచితమైన భావమునిచ్చుచున్నది భావించుటకు హేతువేదైనను లేదు. ఈ పదము బాహటముగా చట్టమును ఉల్లంఘించువారిని మరి ఎక్కువ నిర్దిష్టముగా సూచించుచున్నదని"[11] క్రెయిగ్ ఎస్. కీనర్ వాదించుచున్నాడు.

యేసు ఇంతగా అప్రతిష్టపాలైనవారితో కలిసి భోజనము చేయుట మతపరముగా సుస్థిరులైయుండిన వారికి దిగ్భ్రాంతిని కలుగజేసినదని రుజువగుచున్నది (లూకా 15:1, 2). భోజనము చేయుటకు తనతో కూడ కూర్చుండవలెనని మరొకరిని ఆహ్వానించుట ఈ పాటికి స్నేహమును మరియు ఐక్యమత్యమును సూచించుచుండిన ఒక నియమిత సంస్కారమయ్యింది.[12] ఇటువంటి విందులకు హాజరగుచుండుట యేసునకు అదొక పరిపాటై యుండెను గనుక ఆయన "తిండిబోతును, మద్యపానియు, సుంకరులకును పాపులకును స్నేహితుడని" పిలువబడెను (11:19). ఆయన పాపులతో కలిసి సమయము గడిపినప్పటికిని, యేసు పాపిష్టులైనవారితో కలిసి భోజనము చేసినంతమాత్రాన ఆయన వారి పాపిష్టి పనులలో కూడ పాల్గొనుచుండుటతో సమానమే అని ఎంచకూడదు. ఆయన పాపులతో కూడ ఉండుట వలన ఆయన తనను గూర్చిన సత్యములను వారికి ఉపదేశించుటకు ఆయనకు అదొక సదవకాశమును సమకూర్చినది.

**వచనము 11.** యేసు ప్రదర్శించిన కనికరమునకు పరిసయ్యులు వారి వాడిగల నేరారోపణ ఆయన **శిష్యుల** మీదికి మళ్లించి, ఆయనను తీవ్రముగా నిందించుచు ప్రతిస్పందించారు: **మీ బోధకుడు సుంకరులతోను పాపులతోను కలిసి యెందుకు భోజనము చేయుచున్నాడు?** అని ప్రశ్నించారు. వారి దృష్టిలో అది ఒక నీతిమంతుడు అనీతిమంతులతో కలిసి సహవసించుట వలన అతని పేరు ప్రతిష్టలకు భంగం కలిగించుచుండిన విషయమై యుండినది (కీర్తనలు 1:1; 119:63; సామెతలు 13:20; 14:7; 1 కొరింథీయులకు 15:33 చూడు). యేసే వారి దృష్టికి ఉపేక్షింపబడుచుండిన ప్రధానంశమై యుండినప్పటికిని, ఆయన శిష్యులు ఇటువంటి వానిని వారి ఉపదేశకునిగా ఎంచుకొన్నందుకు పరిసయ్యులు తమ విమర్శను యేసు శిష్యుల మీదికి మళ్లించారు. యేసును సూటిగా ఎదుర్కొనుటకు వారిలో ఉండిన భయాందోళననుబట్టి, ఆయన యెడల వారికుండిన శత్రుభావమును వెల్లగ్రక్కుటకు వారు ఈ డొంకతిరుగుడు విధానమును ఎన్నుకొనియుందురు.

**వచనము 12.** ఆయన శిష్యుల యెడల వారు చేసిన వ్యాఖ్యానమును **యేసు విన్నాడు** మరియు దానికి సముచితముగా ప్రతిస్పందించాడు. **రోగులకే గాని ఆరోగ్యము గలవారికి వైద్యుడక్కరలేదు గదా అని ఆయన సెలవిచ్చాడు.** మనకు అవసరమైయున్న ఆధ్యాత్మిక పాఠమును నేర్పించుటకు యేసు దైనందిన జీవితములోని సామాన్యమైన సంగతిని సోదాహరణంగా చిత్రీకరించాడు. ఆరోగ్యవంతులు వైద్యుని దగ్గరకు వెళ్లరు కానీ వ్యాధిగ్రస్తులు వెళ్లుదురు. యేసు ఆత్మలకు మహా వైద్యుడై యున్నాడు. ఆధ్యాత్మికముగా వారు ఆరోగ్యవంతులై యున్నారని ఎంచుకొనినవారు, ఈ సందర్భములో ఆయనను విమర్శించుచుండిన పరిసయ్యులు పరిగణించుకొన్నట్లుగా, వారి ఆధ్యాత్మిక రుగ్మతను

స్వస్థపరచుటకు ఒక వైద్యుని యొద్దకు వెళ్లరు. వారు తమ సొంత పాపిష్టి పరిస్థితిని గమనించలేనంతటి అంధులై యుండిరి (15:14; 23:16, 17, 19, 24, 26; యోహాను 9:40, 41; 12:40; ప్రకటన 3:17, 18 చూడు).

గ్రీకు మరియు రోమా రచయితలు యేసు చేసిన ఇటువంటి ప్రకటనలనే గ్రంథస్థం చేసారు. ఈ నానుడులు కొన్ని పర్యాయములు వారు సమాజములోఅధములుగా ఎంచబడినవారిని సమీపించుచుండుటనుబట్టి విమర్శింపబడి తత్త్వవేత్తలకు ఆపాదింపబడుచున్నవి. "వైద్యులు వ్యాధిగ్రస్తులైనవారిని గూర్చిన శ్రద్ధ వహించుచున్నారు" మరియు "వైద్యులు, వారే వ్యాధిగ్రస్తులు కాకుండునట్లు చూచుకొనుచు. వ్యాధిగ్రస్తులైనవారిని గూర్చిన తగు శ్రద్ధ వహించుచున్నారని" పలుకుచు, వీరు తమ్మునుతాము పరీక్షించుకొనుచుండిరి.[13] "ఆరోగ్యవంతులైన వైద్యులు లెక్కలేనంత మంది రోగులున్నచోటికి వెళ్లి వారికి చికిత్స చేయవలసి యున్నట్లే, జ్ఞానవంతుడైనవాడు, మూర్ఖులు అధిక సంఖ్యలో నున్న చోటికి వెళ్లి వారి మూఢత్వమును ఒప్పించి వారిని గద్దించునట్లు వారి సమీపముననే నివాసమేర్పరచుకొనవలెనని వారు చెప్పుదురు."[14] ఆత్మల అనారోగ్యము (దుష్టత్వము) జ్ఞానవంతులైనవారి (తత్త్వవేత్తల) ఆదేశముల చేత నయముచేయబడవచ్చునని చెప్పబడినది.[15] అంతమాత్రమేగాక, బలమైన గద్దింపు మాటలు వైద్యుల బాధాకరమైన నివారణతో పోల్చబడినవి.[16] ఇతరులను గద్దించిన తత్త్వవేత్త, వ్యాధిగ్రస్తుని యెడల ఆగ్రహము చెందకుండానే రుగ్మతకు చికిత్స చేసిన వైద్యునివంటివాడై యుండెను.[17]

**వచనము 13**. **వెళ్లి నేర్చుకొనుడి** అను అభివ్యక్తము, పాత నిబంధన లేఖనములలో వారు విద్వాంసులై యుండిరని తమ్మునుతాము ఎంచుకొనుచుండినవారికి ఒక గద్దింపు రూపమై యుండినది (12:5 చూడు). ఈ అభివ్యక్తము "పేరుగాంచిన యూదా మత బోధకుల సూత్రముగా, వారు పైపై ఎరుకను ఎదుర్కొనుచుండినప్పుడెల్లా యూదా మత ఉపదేశకుల చేత ప్రయోగింపబడుచుండినదై యుండినది."[18] "వెళ్లి నేర్చుకొనుడి," అను పదజాలము, యూదా మత బోధకుల ఉపదేశములలో ఒక పదజాలముగా, యేసు ఇచ్చిన సమాధానములోని రెండవ భాగమును పరిచయము చేయుచున్నది. అది, "ప్రశ్నించుచుండినవారు చట్టమును చక్కగా నేర్చుకొనిన పండితులైయున్నారని భావింపబడుచుండిన వారిలో తెలివి లోపించుచున్నదను" ధ్వనింపునిచ్చుచున్నది.[19]

అయన సెలవిచ్చుచుండిన విషయమును యింకా ఎక్కువ సుస్పష్టము గావించుటకు, యేసు ప్రవక్తయైన హోషేయ గ్రంథంలో నుండి ఉల్లేఖించి పలికాడు. వీరు ఎరిగియుండవలసిన, **నేను బలిని కోరను గాని కనికరమునే కోరుచున్నాను** (హోషేయ 6:6) అను వాక్యభాగమును ఆయన ఎన్నుకొన్నాడు, కానీ అది వారికి తెలిసియుండలేదని స్పష్టమగుచున్నది. యేసు క్రీస్తు పలికిన ఈ గ్రంథపాఠము యొక్క వెవ్వేరు మాటలకు సంబంధించి, జాక్ పి. లూయిస్ ఇలా వివరించుచున్నాడు,

> ఉదాహరణముగా ఎత్తి చూపింపబడిన దీని నిర్మాణ రూపము, సెప్టుజింట్ కంటే ఎక్కువగా హోషేయ గ్రంథంలోని హెబ్రీ గ్రంథ పాఠముతో ఏకీభవించుచున్నది. ఏదిఏమైనా, హెబ్రీ *hesed* (కనికరము) సెప్టుజెంట్‌లో *eleos* ఔతోంది మరియు జాలి లేక సహానుభూతి అని అర్థం చేసికొనబడుచున్నది, యేసు ఈ సూత్రము ఆధారంగానే తన పనులను నిర్వర్తించాడు.[20]

పరిసయ్యులు వారు చేయుచుండిన సంస్కార విధులతో సంతృప్తిచెందుచుండిరి, కానీ వారి హృదయములు దేవునితో సరైనవిగా లేకుండినవి. వారు అతి చిన్న తోట కూరలలో సహితము దశమ భాగము నిచ్చుచుండినప్పటికిని, "ధర్మశాస్త్రములో ప్రధానమైన విషయములను," "కనికరమును" కూడ అలక్ష్యము చేసారు (23:23). ఇచ్చట "బలి" (*thusia*) అను పదము జంతు బల్యర్పణలతో కూడ నానావిధములైన కర్మకాండాల ఆచారములను సూచింపవచ్చును. ప్రవక్తయైన హోషేయగాని లేదా యేసు గాని ధర్మశాస్త్రములో సూచింపబడిన బల్యర్పణలు అల్పమైనవని అంచనా వేయుటలేదు. ఉల్లేఖనము "ఒక హెబ్రీ వాదమై యున్నది, 'నేను బల్యర్పణకు బదులుగా కనికరమునే కోరుకొందునని' దాని అర్థమై యున్నదని" జే. డబ్ల్యు. మెక్‌గార్వే సూచించాడు.[21] యేసు పరిసయ్యులను ఎదుర్కొనిన సందర్భములో ఆయన ఇదే ఉల్లేఖనమును మరొక పర్యాయము ప్రయోగించాడు (12:7).

**అయితే నేను పాపులను పిలువవచ్చితిని గాని నీతిమంతులను పిలువ రాలేదు** అని పలుకుచు యేసు తన ఉపదేశమును ముగించాడు. "పిలుపు" అని అనువదింపబడిన గ్రీకు పదము (*kaleō*), "పెండ్లి విందును గూర్చిన ఉపమానములో వలె (22:1–10) 'అహ్వానించు' అను అర్థమును కూడ ఇచ్చును."[22] పాపులు మారుమనస్సు నొందవలెనని ఈ పిలుపు ఇవ్వబడినది (లూకా 5:32). "నశించిన దానిని వెదకి రక్షించుటకు" యేసు ఈ లోకమునకు వచ్చిన బృహత్కార్యార్థమై యుండినది (లూకా 19:10). ఆయన పాపులందరికిని కృపాసహితమైన తన ఆహ్వానమును అందజేయుచుండెను కానీ తామే నీతిమంతులై యుండిరని భావించుకొనుచుండిన పరిసయ్యులు వారే పాపులై యుండిరని తెలిసికొనలేదు, గనుకనే ఈ పిలుపును వారు పెడచెవినిబెట్టారు. "నీతిమంతులు" అనే పదమును ఉపయోగించుట ద్వారా యేసు, పరిసయ్యులు నీతిమంతులై యుండిరనిగాని, ఆయన అనుగ్రహించే రక్షణ వారి అవసరములేదనిగాని ఆయన చెప్పుచుండలేదు. వారు తమ సొంత దృష్టిలో నీతిమంతులై యుండిరని మాత్రమే ఆయన భావించుచుండెను (లూకా 18:9–14 చూడు).

## శిష్యత్వము మరియు ఉపవాసము (9:14–17)

**14అప్పుడు యోహాను శిష్యులు ఆయనయొద్దకు వచ్చి–పరిసయ్యులును, మేమును తరచుగా ఉపవాసము చేయుచున్నాము గాని నీ శిష్యులు ఉపవాసము చేయరు; దీనికి హేతువేమని ఆయనను అడుగగా 15యేసు–పెండ్లి కుమారుడు తమతో కూడ నుండు కాలమున పెండ్లియింటివారు దుఃఖపడగలరా? పెండ్లికుమారుడు వారియొద్దనుండి కొనిపోబడు దినములు వచ్చును, అప్పుడు వారు ఉపవాసము చేతురు. 16ఎవడును పాత బట్టకు క్రొత్తబట్ట మాసికవేయడు; వేసినయెడల ఆ మాసిక బట్టను వెలితిపరచును చినుగు మరి ఎక్కువగను. 17మరియు పాత తిత్తులలో క్రొత్త ద్రాక్షారసము పోయరు; పోసినయెడల తిత్తులు పిగిలి, ద్రాక్షారసము కారిపోవును తిత్తులు పాడగును. అయితే క్రొత్త ద్రాక్షారసము క్రొత్త తిత్తులలో పోయుదురు, అప్పుడు ఆ రెండును చెడిపోక యుండునని చెప్పెను.**

**వచనము 14.** వారు ఉపవాసము చేయుచుండిరి గాని **ఆయన శిష్యులు ఎందుకు ఉపవాసము చేయలేదో** యని బాప్తిస్మమిచ్చు **యోహాను శిష్యులలో** కొందరు యేసును ప్రశ్నించారు. వారి ప్రశ్న సహజంగానే అప్పటి పరిస్థితుల వలన తలెత్తినది: యేసు మరియు ఆయన శిష్యులు కడుపునిండునట్లు *విందారగించుచుండగా*, యోహాను శిష్యులు ఆకలితో *ఉపవాసము చేయుచుండిరి.* రాబర్ట్ హెచ్. మౌన్స్ ఇలా సూచించాడు, "ఈ వాక్య భాగమునకు ముందున్న పేరాగ్రాఫ్‌లో యేసు 'అప్రాశ్యులతో కలిసి భోజనము చేయవచ్చునా' యనునది ప్రశ్నయై యుండెను అయితే 'అసలు ఆయన భోజనము చేయవచ్చునా!' యనునది ఇప్పటి ప్రశ్నయై యున్నది."[23] శిష్యత్వమునకు సంబంధించినంత వరకు ఉపవాసము వహించు పాత్ర ఏమిటో బాప్తిస్మమిచ్చు యోహాను శిష్యులు తెలిసికొనగోరుచుండిరి. ఈ సమయంలో యేసు మరియు ఆయన శిష్యులు ఉపవాసము చేయలేదను వాస్తవము వారి మహోద్యమములో ఒక భారీ లోపమై యుండినదని దృష్టింపబడినది.

యేసునకు తారతమ్యముగా, యోహాను ఒక తపస్వి జీవితం జీవించాడు (3:1-4). ఇరువురి మధ్య నెలకొని యుండిన ఈ విలక్షణమును వారిని అత్యంత తీవ్రముగా విమర్శించుచుండినవారు గమనించారు. ఒక ప్రక్క "యోహాను తినకయు త్రాగకయు వచ్చెను," గనుక అతడు "దయ్యముపట్టినవాడు" అని వారన్నారు. మరొక ప్రక్క యేసు "తినుచును త్రాగుచును వచ్చెను," గనుక ఆయన "తిండిబోతును మద్యపానియునై వచ్చెనని" వారు ఆయనను నిందించారు (11:18, 19).

వారందరు విశ్వాసపాత్రమైన తమ స్వామి భక్తిని యేసు యెడల వెంటనే ప్రదర్శించలేదని ఈ వాక్య భాగములో బాప్తిస్మమిచ్చు యోహాను శిష్యులు దర్శనమిచ్చుట సూచించుచున్నది. ఈ రెండు పరిచర్యలు ఒకదానిపై మరొకటి అతివ్యాప్తిచెందియుండగా యేసు పరిచర్య అంతకంతకు అధికమగు చుండినది. యోహాను యేసు క్రీస్తుకు ముందుగా పంపబడిన దూతగా, తన శిష్యులు యేసును వెంబడింపవలెనని సూచించాడు (యోహాను 1:29-42). ఏదిఏమైనా, యోహాను బోధించుటకును బాప్తిస్మమిచ్చుటకును కొనసాగించాడు. త్వరలోనే, యేసు పరిచర్య యోహాను పరిచర్యను అధిగమించినది. "యోహాను కంటె యేసు ఎక్కువ మందిని శిష్యులనుగా చేసికొని వారికి బాప్తిస్మమిచ్చుచుండెను" (యోహాను 4:1). యోహాను అటుతరువాత హేరోదు అంతిపయ చేత చెరసాలలో వేయబడి తల గొట్టింపబడెను (4:12; 11:1-15; 14:1-12).

ఆయన పరిచర్య చేయుచుండిన కాలములో, ఆయనను వెంబడించుచుండినవారు ఉపవాసము చేయవలెననియు, ప్రార్థనలు చేయవలెననియు వారికి యోహాను నిస్సందేహముగా ఉపదేశించాడు (లూకా 5:33; 11:1). బాప్తిస్మమిచ్చు యోహాను శిష్యులు మరియు **పరిసయ్యులు** ఉపవాసము చేయుట గూర్చిన ఏకీభావములో సన్నిహితముగా నుండినట్లు అగుపించుచున్నది. వారు ఉపవాసము చేయుచుండిరని వారన్నప్పుడు, వారు తరచుగా ఉపవాసము చేయుచుండిరని భావింపబడుచున్నది. ఇదివరకు గుర్తింపబడినట్లుగా, పాప ప్రాయశ్చిత్తార్థ దినమున (కిప్పూరు దినము; లేవీయకాండము 16:29-31), ఆచరింపబడిన ఉపవాసమొక్కటే ఆజ్ఞాపింపబడిన ఉపవాసమై యుండినది, కానీ పరిసయ్యులు వారమునకు రెండు దినములు ఉపవాసము చేయుచుండిన అభ్యాసమును కొనసాగించారు: సోమవారము మరియు బేస్తవారము. వారి సాంప్రదాయములు పెరిగిపోవుచుండినప్పుడు

ఇతర ఉపవాసములు కూడ ప్రవేశపెట్టబడినవి (6:16పై గల వ్యాఖ్యానమును చూడు).

ఈ వ్యాసాంగము తరువాత గల మూడు ఉదాహరణ చిత్రీకరణములు – పెండ్లి కుమారుడు (9:15), బట్ట (9:16), మరియు ద్రాక్షారసము తిత్తులు (9:17) గూర్చిన విషయాలు – బాప్తిస్మమిచ్చు యోహాను శిష్యులడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చుటకు నివేదింపబడినవి. ఉపవాసము చేయుటకును ఆయన ఇహమందు తన శిష్యుల మధ్య ఉండుటకును పరస్పర సంబంధములేదని యేసు సూచించుచుండెను.

**వచనము 15.** మొదటి చిత్రీకరణములో, యేసు, **పెండ్లి కుమారుడు తమతో కూడ నుండు కాలమున పెండ్లి యింటివారు దుఃఖపడగలరా?** అనడిగాడు. అతడు "పెండ్లికుమారుని స్నేహితుడని" ("గొప్ప మనిషి"; NLT) తనను గూర్చియు, యేసు పెండ్లికుమారుడనియు (యోహాను 3:29; 22:2, 3; 25:1; ఎఫెసీయులకు 5:22–33; ప్రకటన 19:6–7; 21:9 చూడు) బాప్తిస్మమిచ్చు యోహాను అదివరకు తన శిష్యుల యెదుట గుర్తించాడు. "పెండ్లి యింటివారు" పెండ్లి కుమారునికి అత్యంత సమీపముగా ఉంటూ వివాహ వేడుకలో ప్రాముఖ్యమైన పాత్రవహించుచుండువారై యుండిరి. ఈ పదజాలము కొన్ని పర్యాయములు "పెండ్లి అతిథులు" (NRSV) అని ఎక్కువ సాధారణముగా అనువాదింపబడినది. యేసు అడిగిన ప్రశ్నకు వ్యతిరేక సమాధానమీయబడునని ముందుగానే భావింపబడినది. ఏలయనగా ఉపవాసము చేయుట, విలపించు లక్షణముతో వర్ణింపబడిన విషయము, ఆనందభరితమైన వివాహ వేడుకతో పొంతన లేని సంగతై యున్నది.[24]

బాప్తిస్మమిచ్చు యోహాను శిష్యులు ఉపవాసము చేసినంత తరచుగా ఆయన శిష్యులు **ఉపవాసము** చేయకపోయినను, వారు ఉపవాసము చేయు సమయము వచ్చునని యేసు సూచించాడు. లూయిస్ ఇలా వివరించుచున్నాడు, "యేసు వారితో కూడ ఉన్నాడు గనుక, వారు ఆనందించవలసి యుండిన ఒక భిన్నమైన పరిస్థితిలో ఆయన శిష్యులు ఉండిరి కానీ ఆయన వెళ్లిపోయిన తరువాత, అప్పుడు ఉపవాసము చేయుట వారికి సముచితమౌతోంది. బాప్తిస్మమిచ్చు యోహాను చెరసాలలో ఉన్నా [4:12] లేక మరణించినా [14:10], అతని శిష్యులు ఒక భిన్నమైన పరిస్థితిలో ఉండిరి."[25]

పాతనిబంధన ప్రకారము, ప్రలాపించుట, ఉపవాసము చేయుటకు గల ముఖ్యమైన సందర్భములలో ఒకటై యుండినది, గనుక ఆయన మరణించిన తరువాత – ఆయన **వారి మధ్య నుండి పరలోకమునకు కొనిపోబడినప్పుడు** – ప్రజలు ప్రలాపించు విషయాన్ని యేసు సూచించాడనునది అత్యంత సంభావ్యమై యున్నది. ప్రయోగింపబడిన ఈ భాష యెషయా 53:8లో ముందుగానే తెలియజెప్పబడి క్రీస్తుశ్రమానుభవము వంటిదే అయియున్నది: "అన్యాయపు తీర్పునొందినవాడై అతడు *కొనిపోబడెను*" (నొక్కి చెప్పింది చేర్చబడినది). ఇది యేసు క్రీస్తు యొక్క సిలువ మరణము గూర్చి మత్తయి వ్రాసిన సువార్తలో పరోక్షంగా సూచింపబడిన తొలి విషయమై యున్నది (16:21; 17:22, 23; 20:18, 19 చూడు). క్రైస్తవులు సర్వసాధారణంగా ఉపవాసము చేయుటకు సంబంధించినంత వరకు యేసు చేసిన ఘోషణ సవిస్తరమైన అన్వయము కలిగియుండగా, ఆయన మరణ సమయములో తన శిష్యులు చేయు ప్రత్యేకమైన ఉపవాసమును సూచించుచుండినట్లు అగుపించుచున్నది. యేసు వారితో కూడ ఉన్నంత కాలము, సమస్తము సంతోషించాల్సిన సందర్భముగానే ఉండినది కానీ ఆయన మరణించినప్పుడు, కనీసము ఆయన పునరుత్థానుడగునంత

వరకైనా, దుఃఖము వారిని అలుముకొని యుండును (యోహాను 16:16-22). ఉపవాసము చేయుట వారి దుఃఖమునకు స్వతఃసిద్ధమైన పరిణామమై యుండును. యేసు చూపించిన తారతమ్యము నిజముగా "వివాహ సందర్భములో యేసుతో కూడ వివాహ విందుభోజనములో పాల్గొనునప్పుడుండు ఆనందము మరియు యేసు మరణించినప్పుడు జరిపింపబడు అంత్యక్రియల సమయంలో ఉండు శోకమునకును మధ్య నుండిన తారతమ్యమై యుండినది."[26]

**వచనములు 16, 17.** యేసు తన శిష్యుల మధ్య ఉండుటకును, ఉపవాసము చేయుటకును పొంతన లేదను సూత్రమును ఇతర రెండు సోదాహరణ చిత్రీకరణములు నొక్కిచెప్పుచునే యున్నవి. ఆనందంగా వివాహ భోజన విందు జరుగుచుండగా విలపించుట ఎలా సముచితమైన సంగతి కాదో, అలాగే **పాత బట్టకు క్రొత్త బట్ట మాసిక వేయబడదు**. ఏలయనగా ఈ రెండు కేవలము పొంతనలేనివై యున్నవి, చినుగు మరి ఎక్కువౌతోంది. "క్రొత్త బట్ట" యింకా పూర్తిగా పద్ధతి ప్రకారము దానిని నేయువాని చేత తయారుచేయబడని ముడి సరుకై యున్నది. "బట్ట" (*himation*) అను పదము మొత్తం మీద బట్టలను సూచిస్తోంది లేదా ఇంకా నిర్దిష్టముగా చెప్పుకొన్నట్లయితే, సులభముగా చినిగిపోవుటకు ఎక్కువ అవకాశములుగల వెలుపల ధరింపబడు వస్త్రమును సూచిస్తోంది (5:40పై గల వ్యాఖ్యానమును చూడు). ఒక పాత ఉడుపునకు క్రొత్త బట్ట **మాసిక** వేయబడినట్లయితే, అది అతుకబడినప్పుడు కుంచించుకపోయి దాని పరిమాణంలో తగ్గిపోతోంది గనుక **చినుగు** ఎక్కువై దాని పరిస్థితి మొదటి కంటె మరీ **ఘోరంగా** తయారౌతోంది.

నానబెట్టబడనప్పుడు కుంచుకపోకుండా దాని పరిమాణములో తగ్గని క్రొత్త బట్ట ఎలాగైతే పాత వస్త్రమునకు అతుకదో, అతికింపబడినా త్వరలోనే చినిగిపోవునో, అలాగే **క్రొత్త ద్రాక్షారసము పాత ద్రాక్షారస తిత్తులలో** పోయబడనేరదు. నీళ్లు, పాలు, మరియు ద్రాక్షారసము వంటి ద్రవపదార్థములను అవి కారిపోకుండా మో(తీ)సికొని వెళ్లుటకు జంతువుల చర్మములతో తయారు చేయబడిన సంచులు (తిత్తులు) ఉపయోగింపబడినవి. విల్యమ్ హెండ్రిక్సెన్ దీని గూర్చి ఈ క్రింది వివరణను ఇచ్చుచున్నాడు:

> ద్రాక్షారస తిత్తులు సాధారణంగా మేక లేదా గొఱ్ఱె చర్మముతో తయారుచేయబడినవి. జంతువు ఒంటిమీది నుండి తీయబడిన చర్మము అటుతరువాత రసాయనముల నుపయోగించుచు తోలుగా మార్చబడినది, చర్మము మీది వెంట్రుకలు చర్మమును అంటుకొని కత్తిరింపబడిన తరువాత అది లోపలి భాగము బయటికి వచ్చునట్లు త్రిప్పబడినది. మెడ భాగము ఇలా తయారైన "సీసా" యొక్క మూతి యౌతోంది. కాళ్లు మరియు తోక యొద్ద నుండు ఇతర బీటికలు గట్టి త్రాడుతో మూసివేయబడును.[27]

ద్రాక్షరసమును నిలువ ఉంచుటకు చర్మపు తిత్తులు ఉపయోగింపబడినప్పుడు, పులియబెట్టబడుచుండు ప్రక్రియ అది నిలువ ఉండగల కాలమును పొడిగించును. అట్లయినప్పటికిని, కొంత కాలమునకు, చర్మపు తిత్తి ఎండిపోయి పెళుసుదనముగలదగును. క్రొత్త ద్రాక్షారసము పాత తిత్తులలోనికి పోయబడినట్లయితే, పులియబెట్టుచుండు ప్రక్రియ పగుళ్లను కలుగజేయును, తత్ఫలితంగా, క్రొత్త ద్రాక్షారసము నష్టమగును. అనగా, **క్రొత్త ద్రాక్షారసమునకు క్రొత్త తిత్తులే** తగును, గనుక క్రొత్త తిత్తులలోనే పోయబడవలెను.

ఈ రెండు సోదాహరణ చిత్రీకరణములలో అసంగతత్వ సూత్రమును మించిన ఒక లోతైన గణనీయత ఉంటుందనునది సాధ్యమే. ఈ రెండు ఉదాహరణములు కూడ, వాటి నిర్మాణములో "ఉపమానముల" వలె ఉంటూ (లూకా 5:36–38), పాత మరియు క్రొత్త మధ్య గల తారతమ్యమును చూపించుచున్నవి: పాత బట్ట/క్రొత్త మాసిక మరియు పాత ద్రాక్షారస తిత్తులు/క్రొత్త ద్రాక్షారసము. బహుశా యూదా మత వాదమునకు సంబంధించిన పాత అలవాట్లు, అభ్యాసములు – మానవ సాంప్రదాయము చేత అవినీతిమయము చేయబడినవి – తొలగింపబడి, వాటి స్థానంలోనే క్రైస్తవ్యమునకు సంబంధించిన క్రొత్త ఉపదేశములు నెలకొల్పబడినవను అభిప్రాయమును కూడ యేసు తెలియజెప్పుచుండవచ్చును. ఈ సాంప్రదాయములలో ఒక భాగమై యుండిన విషయము, అనగా వారు ఉపవాసము చేయుచుండిన విధానము, దానికి క్రొత్త మాసిక సరిపడనిదియు నిష్ప్రయోజనమైనదియునగు పాత వస్త్రము, మరియు క్రొత్త ద్రాక్షారసము పగుళ్లను కలుగజేయు పాత ద్రాక్షారస తిత్తుల వంటిదై యుండినది. యేసు ఈ పాత పద్ధతిని బాగు చేయుటకు రాలేదు, కానీ మొత్తానికే క్రొత్తదైన నూతన విధానమును ప్రవేశపెట్టుటకు వచ్చాడు. వాడుకగా వాడబడినందు వలన ఎందుకూ పనికిరాకుండాపోయిన పాత సూత్రముల స్థానంలో అబ్బుజేయుటకు ఆయన తీసికొని వచ్చిన క్రొత్త సత్యములను ఆయన ఒక క్రొత్త మాసికగా అతికించలేకపోయాడు. ఆయన అవినీతిమయమైన యూదా మతమును సంస్కరించుటకు రాలేదు, కానీ దానిని అట్టి వక్రమార్గములో నుండి తప్పించుటకు వచ్చాడని యేసు పరిసయ్యులకు స్పష్టముగా తెలియజెప్పాడు (5:17 చూడు). ఆయన నమ్ముటకు, ఆలోచించుటకు, మరియు జీవించుటకు సంబంధించిన ఒక నూతన మార్గమును తెచ్చాడు. ఆయన ప్రవేశపెట్టుచుండిన క్రొత్త క్రమము ఉపవాసము చేయుటకు మానవ కల్పితమైనదై యుండిన విధాన మూసలో పట్టుటకు సరిపడనిదై యుండెననునది ఇచ్చట మనము నేర్చుకొనవలసిన ప్రధాన పాఠమై యున్నది.

పాత విధానము ప్రకారము ఉపవాసము చేయుట ఒక ప్రాముఖ్యమైన భాగమై యుండినప్పటికిని (6:16–18), ఉపవాసములు తరుచుగా చేయబడుచుండిన విధానములు పూర్తిగా మానవ కల్పితములై యుండినవి. యేసు ఉపవాసము చేయుటను ఖండించలేదు, కానీ పాత ద్రాక్షారస తిత్తుల వంటిదై యుండిన వారి సాంప్రదాయబద్ధమైన ఉపవాసము చేయుటను ఖండించాడు, ఏలయనగా దాని అసలైన అర్థము మరియు సదుద్దేశమును అందరు మర్చిపోయారు. పరిసయ్యులు ఉపవాసము చేయుచుండిన వాడుక ప్రకారము తన శిష్యులు ఉపవాసము చేయకూడదని ఆయన వారి మనస్సుల్లో చెరగని ముద్రవేయుచుండెను (అపొస్తలుల కార్యములు 13:2, 3; 14:23; 2 కొరింథీయులకు 6:5; 11:27 చూడు).

✧✧✧✧✧ **పాఠములు** ✧✧✧✧✧

### యేసు అందజేసిన ఆహ్వానముల జాబితా (9:9–13)

అప్పుడప్పుడు, మనము ఆహ్వానములను అందజేయదలచినప్పుడు, ఆహ్వానితుల జాబితా నొకటి తయారు చేసుకొందుము. ఈ ఆహ్వానములు బిడ్డ జన్మ దినము, నూతన దంపతులు వివాహము, లేక వృద్ధ దంపతులు వార్షిక మహోత్సవము నాడు జరిపింపబడు

వేడుకకు సంబంధించినవై యుండవచ్చును. అదే విధముగా, యేసు పరలోక విందుకు ఆహ్వానింపదలచినవారి జాబితానొక దానిని సిద్ధం చేసాడు, ఆ జాబితా నిండా పాపులే ఉన్నారు (22:1–10 చూడు). ఆయన "నేను పాపులను పిలువ [ఆహ్వానించుటకు] వచ్చితిని, గాని నీతిమంతులను పిలువరాలేదని" సెలవిచ్చాడు (9:13). తమ్మును తాము "నీతిమంతులని" పరిగణించుకొనువారు వారి పాపము పట్ల అంధులై యున్నారు. తత్ఫలితంగా, యేసు అందించుచున్న ఆహ్వానమునకు వారు దూరమగుచున్నారు. దీనికి తారతమ్యముగా, వారి పాపిష్టి పరిస్థితిని ఎరిగియున్నవారు వారికి కృప ఎంతో అవసరమై యున్నదని స్పష్టంగా అర్థంచేసికొనుచున్నారు.

డేవిడ్ స్టూవర్ట్

**ఈ రోజుల్లోని ఉపవాసము (9:14–17)**

యేసు శిష్యులు క్రమ ప్రకారంగా ఉపవాసము చేయలేదను వాస్తవమునుబట్టి బాప్తిస్మమిచ్చు యోహాను శిష్యులు కర్తవ్యం తోచనంతగా కలవరం చెందారు. ఉపవాసము చేయుట, విలపించుటతో కూడ సంబంధము కలిగియుండిన ఈ విషయము, ఆయన వారి మధ్య ఉండిన కారణంగా ఆయన అనుచరులు దానిని అనుసరించుట వారికది అనుచితమైనదని యేసు వారికి వివరించాడు. ఉపవాసము చేయవలసిన, లేక విలపించవలసిన సమయమొకటి ఆయన సిలువవేయబడినప్పుడు ఏర్పడును. ఏదిఏమైనా, ఈ దుఃఖము, యేసుక్రీస్తు పునరుత్థానుడగుట వలన కలిగిన ఆనందము చేత పారదోలబడినది. ఈనాడు, మనము పునరుత్థానుడై, దేవుని కుడి పార్శ్వమున ఉన్నతముగా హెచ్చింపబడినవాడైయున్న రక్షకుని సేవించుచున్నాము! ఇంతేగాక, మన హృదయములలో నివసించుటకు ఆయన పరిశుద్ధాత్మను పంపియున్నాడు. మనము యేసు క్రీస్తు రెండవ రాకడ కొరకు ఎదురుచూచుచున్నాము, అప్పుడు మన నిరీక్షణ మరియు కలలన్నియు నెరవేర్చబడును. క్రమ ప్రకారము ఉపవాసము చేయవలెనను నియమము క్రొత్త నిబంధనలో నిర్దిష్టముగా తెలియజెప్పబడనప్పటికిని, అప్పుడప్పుడు ఉపవాసము చేయుట సముచితమే. ప్రాముఖ్యమైన పనులు గూర్చి నిర్ణయములు తీసికొనవలసినప్పుడెల్లా, ఉదా॥ మిషనెరీలను ఇతర స్థలములకు పంపించుట, లేక సంఘ పెద్దలను నియామకము చేయుట మొదలగు విషయాల గూర్చి ఆది సంఘము ఉపవాసము చేసినది (అపొస్తలుల కార్యములు 13:2, 3; 14:23). ఈనాడు సంఘము ముఖ్యమైన తీర్మానములు చేయవలసినప్పుడు లేక సంకటావస్థలను ఎదుర్కొనుచున్న తరుణంలో, ఉపవాస ప్రార్థనలు అత్యంత ప్రయోజనకరమైనవై యుండును.

డేవిడ్ స్టూవర్ట్

**సందర్భశుద్ధియైన సువార్త (9:14–17)**

సువార్తను నూతన విధానములలో లేక దానిని ప్రజలు అర్థంచేసికొనగల భాషలోనికి అనుకూలించుకొనుచు తెలియజెప్పుటలో తప్పేమీ లేదు. ఏదిఏమైనా, బైబిలు సంబంధమైన భాషను మరియు సోదహరణ చిత్రీకరణములను ఒక నిర్దిష్టమైన సంస్కృతితో సంబంధమును జోడించునప్పుడు ఉద్దేశింపబడిన అసలు సదుద్దేశము వక్రీకరింపబడకుండునట్లు,

మనము దాని సందేశమును ఏ విధంగానైనను తారుమారు చేయకూడదు (యోహాను 12:48; 1 కొరింథీయులకు 15:1-4; గలతీయులకు 1:6-9; యూదా 3). మానవ కల్పితమైన సాంప్రదాయముల చేత సువార్త పలుచన చేయకూడదు (మత్తయి 15:1-9; కొలొస్సయులకు 2:8) లేక ఇతర మతములకు సంబంధించిన విధానములతో సంఘటితము చేయకూడదు (కొలొస్సయులకు 2:20-22; 2 యోహాను 9-11).

ఉపవాసము చేయుటలో గల అసలు అర్థమును ఉద్దేశమును మరచిపోవుచు సాంప్రదాయములకు కట్టుబడి యుండు విధానమును యేసు ఖండించాడు. 9:15-17లో ఇవ్వబడిన మూడు సోదాహరణ చిత్రీకరణములు, పరిసయ్యులు మరియు బాప్తిస్మమిచ్చు యోహాను శిష్యులు అభ్యసించినట్లుగా, యేసు శిష్యులు క్రమ ప్రకారముగా ఉపవాసము చేయు విధానమును అనుసరింపని విషయము నిజమని నిరూపించాయి. ఉపవాసము గూర్చి చెప్పుచు, "సరైన సందర్భములో ఉపవాసము చేసినప్పుడే దాని విలువ గ్రహింపనౌతోందను పాఠమును మన హృదయములలో ముద్రించుట కొరకు అది ఉద్దేశింపబడినదని" బోల్స్ రచించాడు.[28]

సువార్త విషయము మరియు అది ప్రకటింపబడు విధానము మార్చబడవలసి యుండునని ఈ సోదాహరణ చిత్రీకరణములు సూచించుచున్నవని ఉపదేశించుచు కొందరు ఈ వాక్యభాగమునకు తప్పుడర్థమును ఆపాదించుదురు. వాస్తవమునకు పరిసయ్యులు ఉపవాసము చేయుచుండిన విధానమును ఒక ఉదాహరణంగా ఉపయోగించుకొనుచు, ఈ వాక్యభాగము ఇందుకు సరిగ్గా వ్యతిరేకమైన విషయమును ఉపదేశించుచున్నది. లేఖనములకు భాష్యము చెప్పబడు విధానములో మార్పును కోలాహంగ కోరుకొనువారు, ఈ విషయాన్ని వారు అంగీకరింపకపోయినా, ఇదే పని చేయుచున్నారు.

---

సూచనలు

[1]William Barclay, *The Master's Men* (Nashville: Abingdon Press, 1959), 58. [2]Thomas E. Schmidt, "Taxes," in *Dictionary of Jesus and the Gospels,* ed. Joel B. Green and Scot McKnight (Downers Grove, Ill.: InterVarsity Press, 1992), 806. [3]Mishnah *Tohoroth* 7.6; *Hagigah* 3.6. [4]Mishnah *Baba Kamma* 10.1. [5]Talmud *Sanhedrin* 25b. [6]R. T. France, *The Gospel According to Matthew,* The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1985), 166–67. [7]Leon Morris, *The Gospel according to Matthew,* Pillar Commentary (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1992), 219 చూడు. హేరోదు అంతిపయ గలిలయ మరియు పెరియ ప్రాంతములలో పన్నులు సేకరించుచు వాటిని వినియోగించుకొనవచ్చునని రోమా ప్రభుత్వము ఆయనను అనుమతించినది. (Josephus *Antiquities* 17.11.4.) [8]Ibid., 220. [9]Michael J. Wilkins, "Sinner," in *Dictionary of Jesus and the Gospels*, ed. Joel B. Green and Scot McKnight (Downers Grove, Ill.: InterVarsity Press, 1992), 757–60 చూడు. [10]ఉదా॥ Mishnah *Demai* 2.2, 3 లో నిష్ఠాపూర్వకంగా ఉండినవారికి మరియు "భూమి పుత్రులకు" మధ్య నుండిన సహవాసము గూర్చిన విషయము చర్చింపబడినది, దాని వివరము చూడు.

[11]Craig S. Keener, *A Commentary on the Gospel of Matthew* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1999), 295. మత్తయి 9:13; 21:32; 26:45; లూకా 5:8; 7:37; 13:1, 2; 24:7; యోహాను 9:31 చూడు. [12]ఆది సంఘములో ప్రభు భోజన బల్ల సహవాసము ఒక పెద్ద సమస్యయై యుండినది ఏలయనగా యూదులు వాడుకగా అన్యజనులతో కలిసి భోజనము చేయరైరి (అపొస్తలుల కార్యములు 10:28; 11:2, 3; గలతీయులకు 2:12, 13). వారు తమ ఐక్యమత్యమును క్రీస్తునందు కనుగొని, నిర్దిష్ట జాతులకు సంబంధించిన వైవిధ్యమైన నేపథ్యములు ఉండినప్పటికిని, తోటి విశ్వాసులు వారి భోజనమును వారితో పంచుకొనవలసినవారై యుండిరి. ఏదిఏమైనా, అనైతికమైన

జీవిత శైలిని అవలంబించుచుండిన ఒక సహోదరునితో "భోజనమైనను చేయకూడదని" (1 కొరింథీయులకు 5:11) వారికి ఆజ్ఞాపింపబడినది. [13]Diogenes Laertius *Lives of Eminent Philosophers* 2.70; 6.1.6. [14]Dio Chrysostom *Eighth Discourse: On Virtue* 5. [15]Cicero *Tusculan Disputations* 3.3.5; Diodorus Siculus 12.13.4. [16]Epictetus *Discourses* 2.14.21, 22; Livy 42.40.3. [17]Lucian *Demonax* 7. [18]John Phillips, *Exploring the Gospel of Matthew: An Expository Commentary,* The John Phillips Commentary Series (Grand Rapids, Mich.: Kregel Publications, 1999), 163. [19]Jack P. Lewis, *The Gospel According to Matthew,* Part 1, The Living Word Commentary (Austin, Tex.: Sweet Publishing Co., 1976), 135. [20]Ibid.

[21]J. W. McGarvey, *The New Testament Commentary,* vol. 1, *Matthew and Mark* (N.p., 1875; reprint, Delight, Ark.: Gospel Light Publishing Co., n.d.), 83. [22]Douglas R. A. Hare, *Matthew*, Interpretation (Louisville: John Knox Press, 1993), 101. [23]Robert H. Mounce, *Matthew,* New International Biblical Commentary (Peabody, Mass.: Hendrickson Publishers, 1991), 85. [24]అపొక్రిఫాలో, వివాహ సందర్భములలోని సామాన్య సంతోషమును భరింపరాని దుర్ఘటనలు గొప్ప దుఃఖము మరియు విలాపము కలుగజేసిన పరిస్థితులనుగా మార్చివేసినవి (1 Maccabees 1:27, 39; 9:39–41). [25]Lewis, 137. [26]Robert H. Gundry, *Matthew: A Commentary on His Literary and Theological Art* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1982), 169. [27]William Hendriksen, *New Testament Commentary: Exposition of the Gospel According to Matthew* (Grand Rapids, Mich.: Baker Book House, 1973), 428–29. [28]Boles, 210.